TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 71 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.05.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# జడ్జిల కొరత



న్యూఢిల్లీ:అమృత్ తెలంగాణ: కేంద్ర న్యాయ శాఖ డేటా ప్రకారం..దేశవ్యాప్తంగా ఉన్న హైకోర్టులలో.. మొత్తం 1,122 న్యాయమూర్తుల పోస్టులకు గాను 330 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. న్యాయమూర్తుల ఖాళీలతో సిబ్బందిపై పనిభారం అధికమవుతోంది. దీనితో కేసుల పరిష్కారంలో జాప్యం పెరుగుతోంది. ఫలితంగా లక్షలాది మంది న్యాయమూర్తులపై ప్రభావం చూపుతోంది. అలహాబాద్ హైకోర్టులో అత్యధికంగా 76 ఖాళీలు ఉన్నాయి. వీటిలో 35 శాశ్వత పోస్టులతో పాటు 41 అదనపు న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీలు అధికంగా ఉన్న ఇతర ప్రధాన హైకోర్టులలో బాంబే హైకోర్టు (26), పంజాబ్ , హర్యానా హైకోర్టు (25), కలకత్తా హైకోర్టు (24), మద్రాస్ హైకోర్టు (19), పాట్నా హైకోర్టు (18), ఢిల్లీ హైకోర్టు (16), రాజస్తాన్ హైకోర్టు (7) ఉన్నాయి. ఉత్తరాఖండ్ హైకోర్టులో రెండు, త్రిపురలో ఒక పోస్టు ఖాళీగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాలలో సిక్కిం, మేఘాలయ హైకోర్టులు మాత్రమే పూర్తి సంఖ్యతో పనిచేస్తున్నాయి.

నేషనల్ జ్యుడిషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జేడీజీ) డేటా ప్రకారం.. దేశవ్యాప్తంగా పలు హైకోర్టులలో 67 లక్షలకు పైగా కేసులు, సుప్రీంకోర్టులో 60,000 కంటే ఎక్కువ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. భారత సుప్రీంకోర్టు.. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)తో సహా 34 మంది న్యాయమూర్తులతో పూర్తి స్థాయిలో పనిచేస్తుండగా, హైకోర్టులు మాత్రం అధిక పనిభారాలతో ఇబ్బంది పడుతున్నాయి. కొలీజియం, ప్రభుత్వ స్థాయిలో నియామక ప్రక్రియలో జాప్యం కారణంగా కొరత ఏర్పడిందని నిపుణులు చెబుతున్నారు. పదే పదే సిఫారసులు చేసినా కొలీజయం, ప్రభుత్వం మధ్య సమన్వయం లోపించటం, పంతాలకు పోవటం వంటి కారణాలతో ప్రస్తుత సమస్యలు ఏర్పడుతున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు. హైకోర్టులలో ఖాళీల రేటు పెరగడం న్యాయవ్యవస్థకు పెద్ద అడ్డంకి అని, దీనితో జాప్యాలు సంభవిస్తున్నాయ ని మాజీ న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు చెప్తున్నారు. కేసుల పెండింగ్ అధికమవుతూ.. దాని ప్రభావం దేశంలోని సాధారణ ప్రజల మీదా పడుతున్నదని వివరిస్తున్నారు.

కేసుల పరిష్కారంపై ప్రభావం : పాట్నా హైకోర్టు రిటైర్డ్ జడ్జి అంజనా ప్రకాశ్

పాట్నా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి, న్యాయ నిపుణులు జస్టిస్ అంజనా ప్రకాశ్ మీడియాతో మాట్లాడుతూ.. హైకోర్టులలో న్యాయమూర్తుల పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. ఫలితంగా కేసుల పరిష్కారం సమస్యగా మారుతోందని చెప్పారు. దీంతో అటు కక్షిదారులు, ఇటు న్యాయవాదులూ తీవ్ర ఒత్తిడికి గురికావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. "హైకోర్టులలో న్యాయమూర్తుల పోస్టుల భర్తీని త్వరగా పరిష్కరించాలి. న్యాయవ్యవస్థ, కేంద్రం ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సిన అవసరమున్నది. లేకపోతే కేసుల పరిష్కారం రేటు పెరగదు. చివరికి రాష్ట్ర స్థాయిలోని న్యాయవాదులను ప్రభావితం చేస్తుంది" అని ఆమె అన్నారు.

న్యాయమూర్తుల ఖాళీలు చాలా ఆందోళనకరం : జస్టిస్ ఎస్.ఆర్ సింగ్హైకోర్టులలో న్యాయమూర్తుల ఖాళీలు చాలా ఆందోళనకరమనీ, న్యాయవాదులు ఇబ్బందులు పడుతున్నారని అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఆర్ సింగ్ చెప్పారు.

# ముగిసిన సుమిత్రాబాయి అంత్యక్రియలు



మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సతీమణి సుమిత్రాబాయి అంత్యక్రియలు శనివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో పూర్తయ్యాయి. ఆమె మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు చెరు పల్లి సీతారాములు, అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మీ సంద ర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, సయ్యద్ హాసం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, ప్రభావతి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, నాయకులు నూకల జగదీష్ చంద్ర, పారేపల్లి శేఖర్‌రావు, ఎండి సలీం, సత్తయ్య, రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావండ్ల పాండు, వరలక్ష్మి, సీతారాములు, రెమిడాల పరుశురాములు, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, అయూబ్, ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, టీడీపీ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ఉన్నారు.

# కొండాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు



మియాపూర్ : అమృత్ తెలంగాణ: రంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో హైడ్రా అధికారులు శనివారం ఉదయం పెద్దఎత్తున కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన గుడిసెలను జేసీబీలతో తొలగించారు. స్థానికులు అడ్డుకోవడంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగించారు. సుమారు 36ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి హైడ్రా, రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండల పరిధిలోని కొండాపూర్ విలేజ్ రెవెన్యూ సర్వే నెంబర్ 59లో 36 ఎకరాల భూమి 12 మంది రైతుల ఆధీనంలో ఉంది. అయితే, ఇది ప్రభుత్వ భూమిగా రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. దాంతో 12 మంది రైతులు ఆ భూమిని గతంలో ప్రభుత్వం తమకు కేటాయించిందని రంగారెడ్డి జిల్లా కోర్టును ఆశ్రయించారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో రైతులకు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ అధికారులు హైకోర్టులో కేసు వేశారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు ఈ భూమి ప్రభుత్వానికి చెందుతుందని ఇటీవల తీర్పు వెల్లడించింది. దాంతో శనివారం ఉదయం హైడ్రా, రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పెద్దఎత్తున పోలీసులను మోహరించారు. అక్కడ తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గుడిసెలను కూల్చివేశారు. ఈ క్రమంలో అధికారులకు, స్థానికులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. తమ గుడిసెలను కూల్చివేయొద్దంటూ స్థానికులు మొర పెట్టుకున్నారు. జేసీబీలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. 60 ఏండ్లుగా ఈ భూమిలో ఉన్నామని ఆందోళన చేశారు. అయితే హైకోర్టు ఆదేశాల మేరకు ఈ భూమిని తాము స్వాధీనం చేసుకుంటున్నామని హైడ్రా, రెవెన్యూ అధికారులు స్థానికులకు వివరించే ప్రయ్నతం చేశారు. సుమారు 36ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.3600కోట్లు ఉంటుందని అధికారుల అంచనా. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యక్తులు భూమిని కొట్టేయాలని ప్రయత్నం చేస్తున్నారని అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూమి రక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు తదుపరి చర్యలు ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు.

# వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేయడంతో జలమండలి అధికారులు అప్రమత్తమయ్యారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్తగా హైదరాబాద్‌లోని జంట జలాశయాలకు పైనుంచి చేరుతున్న వరద నీటిని ఎప్పటికప్పుడూ బయటకు వదులుతున్నారు. శనివారం జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి జంట జలాశయాలను సందర్శిం చారు. రెవెన్యూ, సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ఎప్పటి కప్పుడూ వరద పరిస్థితిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్లక్ష్యం చేయొద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్ర మత్తం చేయాలన్నారు. ఉస్మాన్‌సాగర్(గండిపేట) రిజర్వాయర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు చేరుతుండటంతో 6 గేట్లను 4 అడుగుల మేర ఎత్తిన అధికారులు 2652 క్యూసెక్కులు నీటిని మూసీలోకి వదులు తున్నారు. ప్రస్తుతం ఉస్మాన్‌సాగర్‌కు 600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగు తోంది. హిమాయత్‌సాగర్ జలాశయానికి భారీగా వరదనీరు చేరుతోంది. ఇప్పటికే రిజర్వాయర్ పూర్తిస్థాయి సామర్థ్యానికి చేరువలో నీరు ఉండటంతో 2 గేట్లను మూడు అడుగుల మేర ఎత్తి 2000 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం హిమాయత్‌సాగర్‌కు 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఆరెంజ్ అలర్ట్, వాతావరణ సూచనలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యల్లో భాగంగా హిమాయత్‌సాగర్ నుంచి దశలవారీగా నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

# కేసీఆర్‌పై కక్షతో ఆస్పత్రులపై నిర్లక్ష్యం



ఎల్బీనగర్/కొత్తపేటఅమృత్ తెలంగాణ: కేసీఆర్‌పై కక్షను ఆస్పత్రులపై చూపించడం దారుణమని, తమ ప్రభుత్వంలో తలపెట్టిన నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల(టిమ్స్) నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. ఎల్బీనగర్‌లో కొత్తపేట టిమ్స్ ఆస్పత్రిని శనివారం ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, కాలేరు వెంకటేష్, వివేకానంద్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ వందేండ్ల ముందుచూపుతో హైదరాబాద్ నలు దిక్కులా నాలుగు టిమ్స్ ఆస్పత్రులు, వరంగల్ హెల్త్ సిటీ, నిమ్స్ విస్తరణ వంటి ప్రాజెక్టులు ప్రారంభించారని తెలిపారు. కానీ చేతగాని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వాటిని రెండేండ్లుగా అర్ధాంతరంగా వదిలేసిందన్నారు.

కేసీఆర్‌కు మంచి పేరు రావద్దన్న ఉద్దేశంతోనే ఆస్పత్రుల నిర్మాణాలను పూర్తి చేయకుండా అలసత్వం వహిస్తున్నారని విమర్శించారు. తాము భూసేకరణ, టెండర్లు, డిజైన్‌లు, నిధులు అన్నీ పూర్తి చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేండ్లలో ఐదు అంతస్తుల స్లాబులు మాత్రమే వేసిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండి ఉంటే ఈ ఆస్పత్రి గతేడాదే ప్రజలకు అందుబాటులోకి వచ్చేదని, ఎక్కడ కేసీఆర్‌కు, బీఆర్ఎస్‌కు పేరు వస్తుందోననే పనుల్లో ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. ఇదే ముందు చూపు లేని మంద బుద్ధి కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనాతీరుకు నిదర్శనమన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ స్థాపనకు రూ.176 కోట్లు మంజూరు చేసి జీవో కూడా విడుదల చేసినప్పటికీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాజెక్టును రద్దు చేసిందని తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రులలో ఇంతకుముందు 72 శాతం ప్రసవాలు జరిగితే, ప్రస్తుతం అవి 50 శాతానికి తగ్గిపోయాయని అన్నారు. బస్తీ దవాఖానలడాక్టర్లు, సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదని, పేదలకు ఆరోగ్యసేవలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.1400 కోట్లకు చేరాయన్నారు. రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందన్నారు. వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆస్పత్రుల పనులను యుద్ధ ప్రాతిపదికన ఆరు నెలల్లో పూర్తి చేయాలని, లేకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివప్రకాష్ చందు, జలంధర్, మాజీ కార్పొరేటర్‌లు భవాని ప్రవీణ్ కుమార్, జిన్నారం విఠల్ రెడ్డి, బీఆర్ఎస్ ఆరేకేపురం డివిజన్ అధ్యక్షులు అరవింద్ శర్మ, చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, బిజినపల్లి వెంకటేశ్వర రావు, కొండల్ రెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్, రమేష్ ముదిరాజ్ ఉన్నారు.

మమత హాస్పిటల్
ప్రసూతి మరియు జనరల్
(ప్రసూతి & సర్జికల్)
24/7 Emergency Services
సంతానలేమి వారికి ప్రత్యేక చికిత్స కలదు
ఉచిత మెగా వైద్య శిబిరము
అందరూ వినియోగించుకోగలరు
తేది: 24-09-2025 బుధవారము రోజున
అందుబాటులో ఉన్న మందులు ఉచితంగా ఇవ్వబడును.
డా॥ మహాలక్ష్మి
యం.బి.బి.యస్., డి.ఎన్.బి.
Obstetrics & Gynaecology
Regd. No. 06626
స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు సలహాలు, సూచనలు ఇవ్వబడును.
ప్రెగ్నెన్సీ టెస్ట్ ఉచితంగా చేయబడును
మూత్ర పరీక్ష ఉచితంగా చేయబడును
క్యాంపులో చూపించుకున్న వారు నెలలోపల ఆదిలాబాద్ లోని మమత హాస్పిటల్ లో ఏ ఇతర సమస్యలకైనా చూపించుకుంటే ఓపి ఫీజు లేకుండా ఉచితముగా చూడబడును.
ఈ క్యాంపులో చూయించుకున్న వారికి
నార్మల్ డెలివరి రూ॥ 10,000/- సిజరిన్ డెలివరి రూ॥ 15,000/-
• గర్భవతులు • సంతానం లేనివారు • అధిక రక్తస్రావం సమస్య • తెల్లబట్ట సమస్య • మూత్ర సమస్య • కడుపు నొప్పి సమస్య • గడ్డలు
ఈ క్యాంపులో చూపించుకున్న వారికి సర్జరిలో 25% 1 సంవత్సరం వరకు రాయితి ఇవ్వబడును.
నటరాజ్ టాకీస్ ఎదురుగా, ఆదిలాబాద్. సెల్. 9160116018

# జంటనగరాల్లో ఆర్టీసీ బస్సు చార్జీల పెంపు



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: జంట నగరాల పరిధిలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో చార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఈనెల 6వ తేదీ నుంచి కొత్త చార్జీలు అమల్లోకి రానున్నాయి. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ–ఆర్డినరీ, ఈ–ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మొదటి మూడు స్టేజీల వరకు రూ.5 చొప్పున, 4వ స్టేజీ నుంచి రూ.10 అదనపు చార్జీ వసూలు చేయనున్నారు. అలాగే మెట్రో డీలక్స్, ఈ–మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ తర్వాత రూ.10 అదనంగా వసూలు చేయనున్నారు. రాబోయే రెండేండ్లలో హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల 2,800 ఎలక్ట్రిక్ బస్సులను డీజిల్ బస్సుల స్థానంలో దశలవారీగా ప్రవేశపెట్టనున్నట్టు టీజీఎస్ఆర్టీసీ పేర్కొంది. ఇందుకోసం పది కొత్త డిపోలు, పది చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించింది. ఈ సదుపాయాల ఏర్పాటు, నిర్వహణకు అదనపు వ్యయాలు ఉండటం వల్ల తప్పనిసరి పరిస్థితుల్లో చార్జీల పెంపు చేయాల్సి వచ్చిందని, ప్రజలు సహకరించాలని టీజీఎస్ఆర్టీసీ విజ్ఞప్తి చేసింది.

# టీజీఎస్ ఆర్టీసీకి రూ. 110 కోట్ల ఆదాయం



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: దసరా పండుగ సందర్భంగా రూ. 110 కోట్ల ఆదాయం సమకూరినట్లు టీజీఎస్ ఆర్టీసీ వెల్లడించింది. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా తొలుత 7,754 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించినప్పటికీ, ఆశించిన స్థాయిలో ప్రయాణికులు లేకపోవడంతో 5,300 బస్సులను మాత్రమే తిప్పినట్లు అధికారులు తెలిపారు. పండుగ సందర్భంగా నడిపిన ప్రత్యేక బస్సులకు ఈసారి 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేశారు. గత ఏడాది ఇదే పండుగ సమయంలో 6,300 ప్రత్యేక బస్సులు నడపగా, రూ. 114 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉందని, ప్రయాణికులు కొందరు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. ఈ నెల 5, 6 తేదీల్లో రద్దీకి అనుగుణంగా బస్సులు నడపాలని సంస్థ నిర్ణయించింది.

# "వేస్ట్ టు వండర్" ప్రదర్శన ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

## వ్యర్థాలను అద్భుతాలు గా మారుస్తూ ట్రైనీ కలెక్టర్ సలోని పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది ప్రదర్శించిన సృజనాత్మకత




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గాంధీ జయంతి సందర్భంగా గాంధీపార్క్‌లో ఏర్పాటు చేసిన "వేస్ట్ టు వండర్" ప్రదర్శనలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది చూపిన సృజనాత్మకత అందరినీ ఆకట్టుకుంది. వాడిపోయిన నీటి బాటిళు , కూల్‌డ్రింక్ బాటిళ్లు, పాడైపోయిన వాహన చక్రాలు తదితర వ్యర్థ వస్తువులను వినూత్న శిల్పాలుగా,ఆకర్షణీయ నమూనాలు గా మార్చి వినూత్నంగా తయారుచేశారు. మున్సిపల్ సిబ్బంది చూపిన అభిరుచి తీరును ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇలాంటి ప్రదర్శనలు ప్రతి పట్టణంలో ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా "వృథా అనే మాటకు అర్థమే మారిపోతుంది" అనే సందేశం వినూత్నంగా ప్రజల్లోకి వెళ్ళిందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవియన్ రాజు, ed SC కార్పోరేషన్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం TSEC ఎన్నికలు పంచాయతీ రాజ్ సంస్థలకు సాధారణ ఎన్నికలు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు (FS) , స్టాటిక్ సర్వైలెన్స్ టీం (SST) లకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు పాల్గొన్నారు.






2nd ఆర్డినరీ ఎలక్షన్స్,2025 గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యుల ఎన్నికలు సందర్భంగా శనివారం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి



తాంసి మండలం కప్పర్ల లో శనివారం బతుకమ్మ సంబరాలు లో పాల్గొని పూజలు చేసి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లను ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గ్రామ పంచాయతీలు, MPTC/ ZPTC ఎన్నికలపై శిక్షణా కార్యక్రమం - FS, SST బృందాలకు అవగాహన కల్పించిన శిక్షణా నిర్వాహకులు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (TSEC) ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ సంస్థల సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు (FS), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు (SSTs) కోసం ప్రత్యేకంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని బృంద సభ్యులకు కీలక మార్గదర్శకాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు, MPTC, ZPTC స్థాయిలో ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా , పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు FS,SST బృందాలు కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. ఈ బృందాలు నియమావళి ఉల్లంఘనలు, అవాంఛనీయ కార్యకలాపాలు, నగదు, మద్యం, బహుమతుల పంపిణీ వంటి అక్రమ చర్యలపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, ప్రజాస్వామ్య విలువలను రక్షించేలా ఈ బృందాలు చురుకుగా పని చేయాలన్నారు. అంతేకాక, ప్రతి బృందం తక్షణ స్పందనతో, నిర్దిష్ట సమాచారంపై చొరవగా స్పందించి, ఎన్నికల ప్రామాణికతను కాపాడాల్సిన బాధ్యత ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు శ్యామలాదేవి, రాజేశ్వర్, rdo స్రవంతి, తదితరులు,ఎన్నికల శాఖ అధికారులు, పోలీస్ విభాగ సిబ్బంది, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి ప్రెస్ క్లబ్ లో ఐజెయు జిల్లా కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం

## మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కు నూతనంగాఎన్నికైన ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులకు సన్మానం.




అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 04: గత రెండు నెలల క్రితం జగిత్యాల జిల్లకు ఐ జేయు ఎన్నికలు జరుగగా ఆ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డా జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ సాజిద్ పాషా, బాసెట్టి హరీష్ లను శనివారం రోజు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజేఐజేయు అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మమ్మద్ అజీమ్ ల ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. వారితోపాటు మెట్టుపల్లి ప్రెస్ క్లబ్ కు నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు, మహమ్మద్ అఫ్రోజ్,కార్యవర్గ సభ్యులు బొల్లం రాజు,ఓంకారీ శ్రీనివాసులను కూడా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్,గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్,గౌరవ సలహాదారులు దాసం కిషన్,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్,కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా,సోహెల్ , హైమద్,ముత్యాల రమేష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,ఆదిల్ పాషా,ఏసమేని గణేష్, ఎండి అభిద్,రాజశేఖర్, అమ్ముల ప్రవీణ్,తేలు కంటే గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజావాణి రద్దు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రానున్న 2వ ఆర్డినరీ గ్రామ పంచాయతీ ఎన్నికలు – 2025, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి (Model Code of Conduct) అమలులో ఉందనీ ఈ నేపథ్యంలో, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయబడిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.

## నిరుపేదలకు అన్నదానం చేసిన యం ఆంజనేయులు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం అక్టోబర్ 4 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండల కేంద్రంలో ఒక కార్యక్రమంలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను సేకరించిన ఫుడ్ బ్యాంక్ భైంసాలి వ్యవస్థాపకులు ఆంజనేయులు ఆహార పదార్థాలను లోకేశ్వరం మండలంలోని లక్ష్మీ నగర్ గ్రామంలోని దాదాపు 130 మంది నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది. ఆయన మాట్లాడు తూలి ఎన్ని కష్టాలు బాధలు ఎదురైనా నిరుపేదలకు చేసే అన్నదాన కార్యక్రమాన్ని ఆపేది లేదని అదేవిధంగా ఎక్కడైనా ఫంక్షన్లలో ఆహార పదార్థాలు మిగిలి పోయినచో పారవేయకుండా మా 99122 67973 నెంబర్ కు ఫోన్ చేయవలసిందిగావిజ్ఞప్తి చేయడం జరిగింది



నిరుపేదలకు అన్నదానం చేస్తున్న దృశ్యం

## సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి అక్టోబర్ 4 అమృత తెలంగాణ ఇటీవల జిరిజన సంక్షేమ విభాగంలో దాదాపు 30 సంవత్సరాలు ఉద్యోగం చేసి గతకొన్ని రోజుల క్రితం పదవి విరమణ చేసిన మాలేపు విజయ నీ శుక్రవారం రోజున సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ సన్మానం చేశారు ఆయన మాట్లాడుతూ వృత్తిలో భాగంగా ఎలాంటి మచ్చ లేకుండా పని చేసి మంచి పేరు తెచ్చుకొని ప్రభుత్వం నుండి ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఇందులో ceo అనిల్ కుమార్.. సజీత్.ముత్యం. సాయి కృష్ణ తదితరులు ఉన్నారు



సన్మానం చేసిన సమతా ఫౌండేషన్ చైర్మన్ సమతా సుదర్శన్

## కాత దారునికీ భీమా చెక్కు అందించిన బ్యాంక్ అధికారులు.

అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్04: ఎమ్మార్వో కార్యాలయంలో మెట్టుపల్లి గాయత్రి బ్యాంకు వారి ఆధ్వర్యంలో గాయత్రి బ్యాంకు మెట్టుపల్లి ఖాతాదారులు అయిన పొట్ట రాజేష్ గ్రామం మెట్పల్లి కొన్ని నెలల క్రితము యాక్సిడెంట్లో చనిపోవడం జరిగింది . గాయత్రి బ్యాంకు ప్రతి ఖాతాదారులకు గాయత్రి నిర్భయ సేవింగ్ ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉన్నది . కావున అతనికి సంబంధించిన ఇన్సూరెన్స్ లక్ష రూపాయలు నామిని అయినా అమ్మ పొట్ట లలిత కు ఎమ్మార్వో యన్ నీతా చే బ్యాంకు ఇన్సూరెన్స్ చెక్కును ఇవ్వడం జరిగింది . ఎమ్మార్వో యన్ నీతా మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ ఉండడం ప్రతీ ఖాతాదారులకు ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు ఇది వర్తింపచేయడం చాలా మంచి పాలసీ కావున ఇటువంటి గాయత్రి బ్యాంకు సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన బ్యాంకు మేనేజర్ అధికారులను ఎమ్మార్వో నీతా అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కేశ శివకుమార్, ఫీల్డ్ ఆఫీసర్ మధు, రేవంత్.తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ ఘాట్లను పరిశీలించిన సి ఐ. ఎస్ ఐ. మున్సిపల్ కమిషనర్.

అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 04: మెట్ పల్లి లో సద్దుల బతుకమ్మ నిమజ్జనం ఉన్నందున వట్టి వాగు వద్ద ఉన్న బతుకమ్మ ఘాటును చెరువు వద్ద కెనాల్ దగ్గర రేగుంటలో వెంకట్రావుపేటలో బతుకమ్మ ఘాట్లను మున్సిపల్ కమిషనర్ టి మోహన్ సిఐ అనిల్ సంయుక్తంగా కలిసి పరిశీలించారు. ఈ మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ పురస్కరించుకొని బతుకమ్మ ఘాట్ల వద్ద పారిశుధ్య పనులు చేపట్టడం జరిగిందని బతుకమ్మ ఘాట్ల చుట్టూ భారీ కేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని లైటింగ్ పెట్టుచున్నామని సద్దుల బతుకమ్మ తీసుకొచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. బతుకమ్మ ఘాట్ల చుట్టూ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపినారు. బతుకమ్మ పండుగ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు కమిషనర్ తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కిరణ్ కుమార్,డి ఈ నాగేశ్వరరావు,టిపిఓ రాజేంద్రప్రసాద్,సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ముజీబ్ పాల్గొన్నారు.





# గంగమ్మ ఒడికి చెరిన గౌరమ్మ(బతుకమ్మ)

## తీరొక పువ్వులతో బతుకమ్మలను పెర్చిన మహిళలు గోధూర్ లో,అంబరాన్నంటిన సంబరాలు



బతుకమ్మతో గోదురు మహిళలు



గౌరమ్మతో ఆడపడుచులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 04 ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఆడపడుచులు అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండగ వేడుకలు శనివారం రాత్రి బతుకమ్మ వేడుకలు ప్రారంభమైయ్యి అదివారం తెలవారు జామున 4గంటల వరకు జరిగాయి. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపూర్, తిమ్మపూర్ తండ,యామాపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, ఎర్రపుర్, కోజన్ కోత్తుర్, కేశాపుర్ గ్రామలలో బతుకమ్మ సంబరాలు ఘణంగ జరిగాయి. ప్రతి సంవత్సరం అమావాస్యతో ప్రారంభమై 11 రోజులు ప్రకృతిలో లభించే పూలనే దేవతగా అత్యంత పవిత్రంగా కొలిచే పవిత్రమైన పండుగ బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. తెలంగాణలోని ప్రతి పల్లె పట్టణం లలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూల వేడుకను నిర్వహిస్తారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను సేకరించి అందంగా పేర్చి మహిళలు భక్తితో గౌరమ్మను నెలకొల్పి వేడుకలు నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించిన మహిళలు బతుకమ్మలను దేవాలయాలు ,పలు కూడలిలలో ఏర్పాటుచేసి తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను తెలియపరిచే పాటలు పాడుతూ వలయాకారంగా తిరుగుతూ పల్లె పదాలను వల్లే వేస్తూ వేడుకను చేపట్టారు.. బతుకమ్మ అంటేనే బ్రతుకు నిచ్చే పండుగ అని నానుడి. అలాంటి పవిత్రమైన బతుకమ్మ వేడుకలను కనుల పండుగగా మండలంలో నిర్వహించారు. ప్రతిరోజు ఒక్కో పేర్ల తో బతుకమ్మను పిలుస్తూ వివిధ రకాల పిండివంటలను నైవేద్యంగా ఒకరికొకరు వాయనంగా సమర్పిస్తారు. మహిళలు పసుపు గౌరమ్మ లను వాయనంగా అందించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బతుకమ్మ వేడుక అనంతరం బతుకమ్మలను స్థానికంగా ఉన్న గోదవరి నది,చెరువులు ,కుంటలలో నిమజన్నం చేశారు. శోభియమానంగా నిర్వహించడంతో వేడుకలు ముగిసాయి. బతుకమ్మ వేడుకలకు నెలరోజుల ముందు నుండే మహిళలు వివిధ రకాల ఆభరణాలు వస్త్రాలకు అలంకరణకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ బతుకమ్మ వేడుకను తమ ఇంటి ఆడపడుచుగా భావించి భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న పండగ పల్లేల్లేలో జరుగుతుంది.ఎలాంటీ అవంచనియ సంఘటనలు జరగకుండా ఇబ్రహింపట్నం పోలిసులు ముందస్తు చర్యలు చెప్పట్టి మండలం లో ప్రెటోలింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు, చిన్నరులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బాలో జువ్వాడి రత్నాకర్ రావు జయంతి ఉత్సవం.



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 04 మండలంలోని డబ్బా గ్రామంలో స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలు డబ్బా కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా జరిపారు మాత్రిగా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేశారని,కోరుట్ల నియోజకవర్గానికి వైద్య కళాశాల తెచ్చాడని గుర్తు చేశారు,ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్ మాజీ ఉపసర్పంచ్ బూసరాజేశ్వర్ హైకోర్టు అడ్వకేట్ రాపల్లి శివకుమార్ కాంగ్రెస్ యువ నాయకులు దేశెట్టి జీవన్ తేలు రమేష్ జానశంకర్ దుద్దుల లింగన్న గంగుల నరేష్ మట్టెలహరీష్ గోనె శంకర్ అందరు పాల్గొన్నారు

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తత అవగాహన ప్రజలకు తప్పనిసరి.

**సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి సంప్రదించండి.**
**సైబర్ మోసాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది.**
**గతవారం 15 ఫిర్యాదుల స్వీకరణ.**
**ప్రస్తుతం సోషల్ మీడియా ఫ్రాడ్, డిజిటల్ మార్కెటింగ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ చలామణి**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అవగాహనతో అప్రమత్తలతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ గతవారం జిల్లా పోలీసు సైబర్ కార్యాలయానికి 15 ఫిర్యాదులు అందాయని అందులో ముఖ్యంగా సోషల్ మీడియా నందు ఆఫర్ల పేరుతో తక్కువ రేటుకి దుస్తులు అందజేస్తామని మోసం జరుగుతుందని వాటిపట్ల అప్రమత్తులతో వ్యవహరించాలని వాటిని నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరాలు జరిగిన ఎడల వెంటనే 1930 కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదులను నమోదు చేయాలని సూచించారు. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే గ్రహించి గంటలోపు ఫిర్యాదు చేసిన యెడల జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించిన వారి అకౌంట్లో డబ్బులను ఆపి ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతివారం జిల్లా సైబర్ క్రైమ్ బృందం చే గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల పై చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ వారియర్ను ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువతను నిరుద్యోగ అవకాశాల పేరుతో సైబర్ క్రైమ్ బాధితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశ చూపి వారి ద్వారా డబ్బులను లూటీ చేయడం జరుగుతుందని దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు.

తలమడుగు మండలంలోని ఒక వ్యక్తి కి పాత రూ 5 నోటు కు, ఐదు పైసల నాణానికి, 99 లక్షల రూపాయలు ఇస్తామని నమ్మబలికి, నిందితుడు ఏర్పోర్ట్ నందు డబ్బుతో ఇరుక్కున్నానని వారికి ఫైన్ డబ్బులు కడితే నీకు డబ్బులు వస్తాయని చెప్పి బాధ్యతని వద్దనుండి దాదాపు 8 వేల రూపాయలను మోసం చేసి దోచుకోవడం జరిగింది.

సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ నందు దసరా పండుగ ఆఫర్ అంటూ తక్కువ రేటుకే ఎక్కువ దుస్తులు వచ్చేలా ఎక్కువ రేటు గల దుస్తులను చూపించి, మావల మండలానికి చెందిన బాధితురాలి వద్ద నుండి 6200 రూపాయలను తిరస్కరించడం జరిగింది.

ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తక్కువ వడ్డీ రేటుకి లోన్ ఇస్తామంటూ బాధితుని మోసం చేయగా బాధితుడు విడుదలవారీగా సైబర్ నేరగాళ్లకు దాదాపు 14,000 రూపాయలను చెల్లించడం జరిగింది. మోసపోవడం జరిగిందని ఫిర్యాదు.

ఇచ్చోడా మండల కేంద్రం నుండి ట్రాన్స్పోర్ట్ కావాలని ఆన్లైన్ నందు వెతకగా నకిలీ కస్టమర్ కేర్ వ్యక్తులు బాధితున్ని సంప్రదించి బాధితున్ని వద్దనుండి 26వేల రూపాయలను తస్కరించడం జరిగింది.

అదిలాబాద్ రూరల్ మండలానికి చెందిన ఒక వ్యక్తికి కేరళ లాటరీ 5 లక్షల రూపాయలు వచ్చిందంటూ లాటరీ కి డబ్బులు ఇవ్వాలంటే ప్రాసెసింగ్ ఫీస్ చెల్లించాలి అంటూ బాధితుని వద్ద నుండి దాదాపు 23,500 రూపాయలను తస్కరించడం జరిగింది.

ప్రస్తుత సమాజంలో చాలా రకాలైనటువంటి నేరాలు, సైబర్ క్రైమ్ ద్వారా జరుగుతున్నాయి వాటి వల్ల ప్రజలు మోసం పోతున్నారనే విషయాన్ని గ్రహించాలని, ప్రభుత్వం ద్వారా గుర్తించబడిన వాటిని మాత్రమే నమ్మే విధంగా ఉండాలని సూచించారు.


# శారదా దేవీ నవరాత్రుల సందర్భంగా మావలలో నవశక్తి శారదాదేవి మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శారదాదేవి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ శారదా దేవీ నవరాత్రుల సందర్భంగా మావలలో నవశక్తి శారదాదేవి మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శారదాదేవి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా మండపం నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి నీ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం దేవి విగ్రహాన్ని డిజే చప్పుల్లా నడుమ ఘనంగా నిమజ్జన ఊరేగింపు శోభయాత్రను నిర్వహించారు ఆ అమ్మవారి కృప కటాక్షలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండి, ప్రజలంతా ఆనందమైన జీవనాన్ని గడపాలని కోరుకున్నట్టు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శ్రీకాంత్ రెడ్డి వెంట మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు అఫ్సర్ ఖాన్ , అబ్దుల్ ,దేవి మండల అధ్యక్షులు మెట్టు భూమన్న , కాడే భూమన్న ,రాజేశ్వర్ , గంగయ్య, రమాకాంత్, మోహన్,హరీష్, లక్ష్మణ్ , వంశిక్రిష్ణ, మోహన్,దినేష్ , గిరీష్, ఉమేష్ తదితరులు ఉన్నారు.

# ఇద్దరు రాయితీ బియ్యం తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్, రిమాండ్ - ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్

**3.2 క్వింటల్లా రాయితీ బియ్యం, రెండు స్కూటీలు స్వాధీనం.**
**ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**
**ప్రభుత్వ బియ్యాన్ని అమ్మిన, అక్రమంగా కొనుగోలు చేసిన చట్ట ప్రకారం నేరం.**
**ప్రభుత్వ బియ్యాన్నినిబంధనలకు విరుద్ధంగా సేకరిస్తున్నవారిపై దర్యాప్తు కొనసాగింపు.**
**నిందితుల వివరాలు.**
**A1) షేక్ ఫైసన్, ఖిల్లా.**
**A 2) అబ్దుల్ సత్తార్, చిలుకూరు లక్ష్మీ నగర్.**






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పట్టణంలో ఈరోజు ప్రభుత్వం పంపిణీ చేసే రాయితీ బియ్యం తరలిస్తున్న ఇద్దరిని పట్టుకొని, అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ తెలియజేశారు. స్థానిక ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బొక్కల గూడా నందు పిడిఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం మేరకు తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు షేక్ ఫైజన్, అబ్దుల్ సత్తార్ అనే వ్యక్తులు అక్రమంగా రాయితీ బియ్యాన్ని ప్రజల వద్ద కొనుగోలు చేసి తరలిస్తుండగా 3.2 క్వింటల్లు స్వాధీనం చేసుకొని వారిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. వారి వద్ద నుండి రెండు స్కూటీలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు మరియు రేషన్ డీలర్లు అక్రమంగా రాయితీ బియ్యాన్ని దుర్వినియోగం చేసిన అధిక ధరలకు అమ్మిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ప్రజలు తరచూ రేషన్ బియ్యాన్ని దుర్వినియోగం చేస్తే రేషన్ కార్డు రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోబడతాయన్నారు. అదేవిధంగా ప్రజల వద్ద అధిక ధరలకు అమ్ముకోవడానికి రేషన్ బియ్యాన్ని జమ చేసే వ్యక్తులపై దర్యాప్తు కొనసాగుతుందని పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ రోజున వారిద్దరిని గౌరవ న్యాయస్థాన ఆదేశాల మేరకు రిమాండ్ కు తరలించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరడిగొండ మండలంలోని బొందిడి గ్రామంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను గ్రామస్తులతో కలిసి ప్రారంభించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





అమృత్ తెలంగాణ న్యూస్ నేరడిగొండ మండలంలోని బొందిడి గ్రామంలో ఆడే సక్కారం ఫౌండేషన్ సౌజన్యంతో రూ 4 లక్షలతో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గ్రామస్తులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. వాటర్ ప్లాంట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసిన సక్కారం ఫౌండేషన్ వ్యస్థాపకులు క్రాంతి కుమార్ నాయక్, సతీష్ నాయక్ లను అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడే శీలా, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణలో నోడల్, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనది: కలెక్టర్



భువనగిరి :అమృత్ తెలంగాణ: ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయం0 గా పని చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కి సంబందించి, రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకి ఎన్నికల విధులు, బాధ్యత లు, నియమ నిబంధన ల పైన శిక్షణ కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ రెవిన్యూ వదిన కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావుతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత,రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణం గా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ కీలకమైనదని అన్నారు. అదనపు కలెక్టర్ నామినేషన్లపై రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచనలు చేశారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి,ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వో లు, ఏ ఆర్వో లు, ఎంపీడీవో లు మండల స్పెషల్ ఆఫీసర్ ఆఫీసర్లు, మండల్ లెవెల్ మాస్టర్ ట్రైనర్ లు పాల్గొన్నారు.

# ఏలేటి నవనీత్ రెడ్డి పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన ఏలేటి నవనీత్ రెడ్డి తండ్రి ఇటీవలే చనిపోయిన విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని, ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, పాక్స్ చైర్మన్ మందుల రమేష్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడి రవి బొజ్జా సాయన్న,మాజీ సర్పంచ్ కేశవ్, ఆత్రం నాగేష్, ఆత్మ డైరెక్టర్ స్వామి, మెరుగు భోజన్న బారె నాగేందర్, మురళి గౌడ్, పాల శంకర్,

యండి సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి, మండల యువజన అధ్యక్షుడు సోనయ్య హీరా సింగ్, సోలంకి ప్రశాంత్, తీగల విలాస్,మౌలానా, రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు


# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

భువనగిరి :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు సన్నద్ధం కావాలని మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలును కోరారు. శనివారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరై, మాట్లాడారు. రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు గ్రామ స్థాయి నుండి నాయకులు కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించే దిశగా నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి, మాజీ జిల్లా గ్రంథలయం చైర్మన్ డాక్టర్ జడల




అమరేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జనగాం పాండు, నీల ఓంప్రకాష్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్లు ఎడ్ల సత్తిరెడ్డి, బల్గురి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు కేశపట్నం రమేష్, జక్క రాఘవేందర్ రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, కంచి మల్లయ్య, అబ్బగాని వెంకట్ గౌడ్, సందెల సుధాకర్, సింగిరెడ్డి నర్సిరెడ్డి, కస్తూరి పాండు, సిల్వరు ఏసు, సుబ్బూరు రమేష్, కంకల కిష్టయ్య, పుట్ట వీరేశం, చిందం మల్లికార్జున్, జడల యాషిల్ లు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నోముల భగత్



పెద్దవూర :అమృత్ తెలంగాణ: తిరుమలగిరి (సాగర్) మండలం, గోడుమడక గ్రామం,బొమ్ము కొండల్ కుమారుడు బొమ్ము గురుబాబు,నాగలక్ష్మి వివాహ మహోత్సవ వేడుకకు శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూ - వరులను నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, సతీమణి నోముల భవాని తనయుడు రాణా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య,పగడాల పెద్దిరాజు,మాజీ ఎంపీపీ వస్తపురి నర్సింహా, గుండాల కృష్ణ, వీరాబోయునా మల్లికార్జున్,వీరాబోయున రామరాజు, సర్వయ్య, బూడిద అంజయ్య, మల్లికార్జున, భారీ వెంకటేశ్వర్లు,నేనావత్ రాయమల్లు, భారీ శివ, పగడాల లింగయ్య, బూడిద అంజి, బూరి చిన అంజయ్య, కోరట పవన్ తదితరులు పాల్గొన్నారు.


# బాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలో మాళవిక



సినిమా తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. మాళవిక నటించిన ఎన్నో డబ్బింగ్ సినిమాలను తెలుగు ఆడియన్స్ ఇప్పటికే చూసేశారు. మాళవిక ఇండస్ట్రీలోకి వచ్చి ఆల్రెడీ పదేళ్లు దాటుతోంది. పదేళ్ల తర్వాత అమ్మడు ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో మాళవిక లీడ్ రోల్ లో నటిస్తోంది. రాజా సాబ్ తర్వాత మాళవికకు తెలుగులో మరిన్ని ఛాన్సులు క్యూ కడతాయని అందరూ అంటున్నారు. ఇదిలా ఉంటే మాళవిక గతేడాది యుధ్ర అనే సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సిద్దాంత్ చతుర్వేది హీరోగా రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. ఇదిలా ఉంటే మాళవిక ఇప్పుడు మరో బాలీవుడ్ సినిమాకు సైన్ చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. రొమాంటిక్ కామెడీ జానర్ లో రూపొందనున్న ఓ భారీ ప్రాజెక్టుకు మాళవిక సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఓ భారీ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించనుందని టాక్ వినిపిస్తోంది.

# రవితేజ.. పర్ఫెక్ట్ పండగ ప్లాన్

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల వరుస అపజయాలతో వెనుకబడ్డ రవితేజ, తన తదుపరి సినిమాలకు చాలా జాగ్రత్తగా స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటున్నాడు. మాస్ జాతర అనే హై వోల్టేజ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే, తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది. రవితేజ కూడా వెంకటేష్ తరహాలో టార్గెట్ సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది.



ఇటీవల వెంకటేష్ - అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వెంకీ కెరీర్ లో బిగ్గెస్ట్ గ్రాసర్ గా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టడం విశేషం. ఈ సినిమా సక్సెస్ కావడానికి కాంబినేషన్ ఒక కారణమైతే రిలీజ్ స్లాట్ మరో ముఖ్యమైన రీజన్. ఇక రవితేజ కూడా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దిగబోతున్నాడట. సాధారణంగా సంక్రాంతి టాలీవుడ్‌కు బిగ్గెస్ట్ సీజన్. ప్రతి పెద్ద హీరో తన సినిమాను ఈ పండగ సీజన్‌లో రిలీజ్ చేయాలని చూస్తాడు.

ఇప్పటివరకు ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్, చిరంజీవి–అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లు ఈ ఫెస్టివల్ సీజన్ కోసం లైన్‌లో ఉన్నాయి. ఇప్పుడు ఈ పోటీకి మాస్ మహారాజా కూడా జాయిన్ అవుతుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. సంక్రాంతి సక్సెస్ రేషియోలో ఉన్న అనిల్ ఈసారి చిరంజీవితో వస్తున్నారు కాబట్టి ఆ సినిమాకు పోటీగా నిలవడం అంత ఈజీ కాదు. అయితే రవితేజ కూడా ఓ ప్లానింగ్ తోనే వస్తున్నాడు. తన కొత్త సినిమాను క్లాస్ మేకర్ కిషోర్ తిరుమల దర్శకత్వంలో చేయబోతున్నాడనే న్యూస్ కన్ఫర్మ్ అయింది. కిషోర్ తిరుమల సినిమాలకు యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉంటుంది.

నేను శైలజ, చిత్ర లహరి వంటి ప్రాజెక్ట్స్‌తో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు, రవితేజతో కలిసి ఏ తరహా కథను తీసుకురాబోతున్నాడనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు రవితేజ మాస్ యాక్షన్ పాత్రలలోనే ఎక్కువ కనిపించాడు. అయితే, ఈసారి మాత్రం ఫ్యామిలీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఉండేలా స్క్రిప్ట్‌ను ప్లాన్ చేసినట్లు సమాచారం. దీంతో ఇది సంక్రాంతికి పర్ఫెక్ట్ సినిమా అవుతుందనే ఆలోచనలో ఉన్నారట.

వెంకటేష్ తరహాలోనే మాస్ రాజా కూడా సంక్రాంతి టైమ్ లో సీజన్ కు తగ్గ కాంటెంట్ తో హిట్టు కొట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నాడు. గతంలో దసరా, రామారావు ఆన్ డ్యూటీ లాంటి సినిమాలను నిర్మించిన ఈ నిర్మాత ఇప్పుడు రవితేజ – కిషోర్ ప్రాజెక్టును కూడా గ్రాండ్ గా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. మాస్, క్లాస్ మిక్స్‌గా రూపొందనున్న ఈ సినిమా, సంక్రాంతి రిలీజ్ కోసం ముందుగానే ప్లాన్ చేయబడింది.

# ఎప్పుడు ఏ వైపు నుంచి ఫోటో తీస్తారో తెలీదు!

ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. బాడీ ఇమేజ్‌తో తన కష్టాల గురించి ఎప్పుడూ ఓపెన్‌గా చెప్పే నటి సోనాక్షి సిన్హా, తన అధిక బరువు గురించి ఎప్పుడూ ఓపెన్ గా మాట్లాడుతుంది. ప్లస్ సైజ్ తనకు ఎప్పుడూ అడ్డంకి కాదని ధైర్యంగా చెబుతుంది. ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. దీని కారణంగా పబ్లిక్ లో గోప్యత విషయమై గందరగోళం నెలకొంటుందని, భారతదేశంలో ఈ విషయంపై జాగ్రత్త వహించాలని సోనాక్షి అంది. అలాగే తాను భారతదేశంలో స్విమ్మింగ్‌ను ఎందుకు ఇష్టపడను?అనే విషయాన్ని కూడా మాట్లాడింది. ఈత దుస్తులను ధరించేటప్పుడు.. ముఖ్యంగా పెరిగే వయసులో నేను ఎల్లప్పుడూ స్పృహతో ఉన్నాను. నేను ముంబయిలో లేదా ఈ దేశంలో ఈత కొట్టను.ఎందుకంటే ఎవరైనా రహస్యంగా ఫోటో తీసి ఎప్పుడు ఎక్కడికి పంపుతారో నాకుతెలియదు. ఇది ఇంటర్నెట్‌లో షికార్ చేయడం నాకు ఇష్టం లేదు. నేను భారతదేశం వదిలి



ఎక్కడికైనా వెళ్లినప్పుడుఈతకొడతాను.అనిస్పష్టంగా చెప్పింది. సినిమాఈ భయంవెనక ఏదోఒకకారణం ఉంటుంది.అలాగే నన్ను బరువుతగ్గాలనిఅమ్మఎప్పుడూ చెబుతూ ఉండేదని, కానీదానికి విరుద్ధంగా చేయడానికి ఇష్టపడేదానిని అని కూడా సోనాక్షి తన మొండితనం గురించి చెప్పింది.చిన్న పిల్లలుగా మనస్తత్వాలు అలా ఉంటాయి. కానీ మా అమ్మ నాకు చెప్పడం మానేసిన రోజునే నా బరువు గురించి నేను ఏదైనా చేయాల్సిన అవసరం ఉందని నాకు అనిపించిందని తెలిపింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్



బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com